



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
ఏప్రిల్ 18, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## మారుబెని భారీ పెట్టుబడి

### సిఎం జపాన్ పర్యటనలో తొలిరోజే కీలక ఒప్పందం

ఫ్యూచర్ సిటీలోరూ. వెయ్యి కోట్లతో
ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు మారుబెని కంపెనీ సంసిద్ధత

లెటర్ ఆఫ్ ఇంటెంట్‌పై సిఎం సమక్షంలో ఒప్పందం

జైకా ఉన్నతస్థాయి ప్రతినిధులతో ముఖ్యమంత్రి భేటీ మెట్రోరైల్

రెండోదశకు రూ.11,693కోట్ల రుణం ఇవ్వాలని వినతి మూసీ

పునరుజ్జీవనం, ట్రిపుల్ ఆర్, ఒఆర్ఆర్ రేడియల్ రోడ్లకు ఆర్థిక సాయం

అందించాలని విజ్ఞప్తి రుణ సహాయంపై కేంద్ర ప్రభుత్వాన్ని

సంప్రదించాలని సిఎంకు జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సూచన



హైదరాబాద్: తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రము ఖ జపాన్ కంపెనీ మారుబెనీ ముం దుకొచ్చింది. సిఎం రేవంత్‌రెడ్డి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజునే ఈ కీలకమైన పెట్టుబడుల ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో సుమారు రూ.1,000 కోట్ల పెట్టుబడితో ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేసేందుకు మారుబెనీ కంపెనీ సంసిద్ధత వ్యక్తం చేసింది. మారుబేని కంపెనీ ప్రపంచవ్యాప్తం గా 65 దేశాల్లో 410కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోం ది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యు త్, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్, మొబిలిటీ రంగాల్లో ఈ కం పెనీ వ్యాపారాలు చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా మారుబెనీ కంపెనీలో 50వేల మంది పని చేస్తున్నారు. జపాన్ కంపెనీలతో పాటు ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో తమ తయారీ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రీయల్ పార్క్ అభివృద్ధి చేస్తారు. దీంతో దాదాపు రూ. 5,000 కోట్లకు పైగా పె ట్టుబడును ఆకర్షించే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులు సిఎం రేవంత్‌రెడ్డిని గురువారం కలుసుకున్నారు. ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై వారు చర్చించి ఈ ఒప్పందం చేసుకున్నారు.

**30 వేల ఉద్యోగాలు**

ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటుతో జపాన్‌తో పాటు వివిధ దేశాల కంపెనీల ద్వారా దాదాపు రూ.5 వేల కోట్ల పెట్టుబడులు రావచ్చన్న అంచనా ఉంది. మారుబెనీ కంపెనీ దశల వారీగా ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్స్ జనరేషన్ ఇండస్ట్రీయల్ పార్కును అభివృ ద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసుకుంది. ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటుపై లెటర్ ఆఫ్ ఇంటెంట్‌పై సిఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, మారుబెనీ కంపెనీ ప్రతినిధులు ఒప్పందం చేసుకున్నారు. జపాన్ పరిశ్రమలతో పాటు ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో ప్లాంట్‌లను ఏర్పాటు చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రీయల్ పార్క్ అభివృద్ధి చేయనున్నారు.

**ఏరోస్పేస్, డిఫెన్స్**

మారుబేని ఇండస్ట్రీయల్ పార్క్ ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలపై దృష్టి పెట్టనుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు నైపుణ్యం కలిగిన ఉపాధి అవకాశాలను సృష్టించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపట్టనున్నారు. ఫ్యూచర్ సిటీలో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్కు ఇదేనని సిఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. సుమారు 30 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు.ఫ్యూచర్‌సిటీలో మొదటి ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటు చేసేందుకు మారుబెనీ కంపెనీ ముందుకు రావడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు.

**పెట్టుబడిదారులు తెలంగాణను తమ స్వస్థలంగా..**

తెలంగాణలో వ్యాపారానికి అనువైన అవకాశాలున్నాయని, మారుబేని కంపెనీకి ప్రభుత్వం తరపున తగిన మద్దతు ఉంటుందని రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. భారత్‌తో జపాన్‌కు అనేక ఏళ్లుగా స్నేహ సంబంధాలు ఉన్నందున పెట్టుబడిదారులు

(మిగతా 2వ పేజీలో)



## ఇద్దరు కొడుకుల గొంతుకోసి చంపి.. తల్లి ఆత్మహత్య

గాజులరామారం
బాలాజీ లేఅవుట్‌లో ఘటన

తేజస్విని మానసిక పరిస్థితి సరిగ్గా లేదంటున్న స్థానికులు

కొడుకుల కంటి సమస్యలను తట్టుకోలేక చంపానంటూ లేఖ

## పుప్పాలగూడలో ఐటీ నాలెడ్జ్ హబ్

450 ఎకరాల్లో ఏర్పాటుకు సత్వర చర్యలు

గతంలో ప్రజాప్రతినిధులు, ఐఏఎస్‌లకు ఇచ్చిన 200 ఎకరాలు

పారిశ్రామికాభివృద్ధి సంస్థకు చెందిన మరో 250 ఎకరాలు గుర్తింపు

ఈ 450 ఎకరాల్లో మొదటి దశ నాలెడ్జ్ హబ్ ఏర్పాటు

అధికారులను ఆదేశించిన భట్టి, శ్రీధర్‌బాబు, పొంగులేటి



హైదరాబాద్: హైదరాబాద్ శివార్లలోని పుప్పాలగూడలో 450 ఎకరాల్లో ఐటీ నాలెడ్జ్ హబ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. మొదటి దశ కింద 450 ఎకరాల్లో ఏర్పాటుకు వెంటనే ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. గతంలో ప్రభుత్వం ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్‌లు, ఐపీఎస్, రెవెన్యూ అధికారులకు, స్పెషల్ పోలీసు మ్యూచువల్ కో ఆపరేటివ్ సొసైటీకి కేటాయించిన 200 ఎకరాలతో పాటు, పారిశ్రామికాభివృద్ధి సంస్థకు చెందిన మరో 250 ఎకరాల స్థలంలో ఐటీ నాలెడ్జ్ హబ్‌ను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. గురువారం సాయంత్రం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పరిశ్రమలు, రెవెన్యూ శాఖల కీలక అధికారులతో మంత్రులు సమావేశమయ్యారు. పుప్పాలగూడలో భూముల లభ్యతపై అధికారులు వివరించారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్,

(మిగతా 2వ పేజీలో)



## గ్రూప్-1 నియామకాలు నిలిపివేయండి

టీజీపీఎస్సీకి హైకోర్టు ఆదేశం

సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కొనసాగించేందుకు ఓకే

పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలుచేయాలన్న న్యాయమూర్తి

మెయిన్స్ మూల్యాంకనంలో అవకతవకలు
జరిగాయంటూ దాఖలైన పిటిషన్ విచారణ

మధ్యంతర ఉత్తర్వులు జారీ.. తదుపరి విచారణ 28కి వాయిదా

## వక్ఫ్ ఆస్తులను డీనోటిఫై చేయబోం

మే ఐదో తేదీదాకా సెంట్రల్ వక్ఫ్ బోర్డులు,
మండళ్లలో నియామకాలు చేపట్టబోము
సుప్రీంకోర్టుకు తెలియజేసిన కేంద్రప్రభుత్వం





## దిక్కుమాలిన సర్కారును పడగొట్టం

ఐదేళ్ల తర్వాత ప్రజలే తన్ని తరిమేస్తారు..

రోడ్డు మీదకు వచ్చి నిలదీస్తారు: కేటీఆర్


ఆత్మాభిమానం లేని సీఎం..

విమర్శలు వచ్చినా దులుపుకుంటున్నాడు

కంచ గచ్చిబౌలి భూములపై
మోదీ స్పందించి విచారణకు ఆదేశించాలి

హైదరాబాద్: 'రాష్ట్రంలో దిక్కుమాలిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మేము పడగొట్టడం ఎందుకు.. ఐదేళ్ల తర్వాత ప్రజలే తన్ని తరిమేస్తారు. మా పార్టీ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అక్షర సత్యం. ఈ ప్రభుత్వ పనితీరు బాగా లేదంటూ ప్రజలు ఆక్రోశిస్తున్నారు. ఈ సర్కారును ఎత్తి పడేయమని మమ్మల్ని

(మిగతా 2వ పేజీలో)



## పాఠశాలల విద్యలో మౌలిక వసతుల కల్పనలో నిత్యకృషివలుడు

# గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు చెన్నూరు నరసింగరావు

**రాష్ట్ర ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డు గ్రహీత చెన్నూరు నరసింగరావు ఉద్యోగ విరమణ అభినందన సన్మానోత్సవం.!**

**గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు చెన్నూరు నరసింగరావుపై వార్తమిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ స్పెషల్ స్టోరీ**








- చెన్నూరు నరసింగరావు మొదటగా వీరి ఉపాధ్యాయ ప్రస్థానం 1985 సెప్టెంబర్ 11న మట్టంపల్లిలోని వివేక వటిని పాఠశాలలో ప్రారంభమైంది, తదుపరి ( జడ్ పి హెచ్ స్) అనంతరం, దామరచర్ల, నేరేడుచర్ల, బకల్ వాడి మిర్యాలగూడలో పనిచేశారు. బాకల్ వాడి పాఠశాలలో మొదటిగా ఇంగ్లీష్ మీడియం ప్రారంభించడంలో ముఖ్యపాత్ర పోషించారు. 2009లో పదోన్నతి పై గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా జెడ్ పి హెచ్ ఎస్ అంకిరెడ్డిగూడెం చౌటుప్పల్ మండలంలో విశేష సేవలను అందించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తూ అతి తక్కువ కాలంలో మంచి పేరు సంపాదించుకున్నారు.
- చెన్నూరి నర్సింగరావు తాను చేస్తున్న పాఠశాలలనే కాకుండా మండల వ్యాప్తంగా తన చుట్టూ ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో దాతల సహకారంతో పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతంకై, విద్యార్థుల ఉన్నత చదువులకై నిత్యం తపనపడే ఉత్తమ ప్రధానోపాధ్యాయులు
- సంస్థాన్ నారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 2009లో ఆ పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు 140 మంది విద్యార్థులు మాత్రమే ఉండేవారు. నాడు ఆ పాఠశాలకు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా చెన్నూరు నరసింగరావు వచ్చారు. పాఠశాల విద్యార్థుల సంఖ్యను చూసి అవాక్కయ్యారు. పాఠశాల మౌలిక వసతులు శూన్యం.! పాఠశాలకు విద్యార్థుల సంఖ్య పెరగాలి అంటే పాఠశాల మౌలిక వసతులు కల్పించాలి. ప్రభుత్వ పాఠశాలలపై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి అని దృఢ సంకల్పంతో పాఠశాలల ప్రారంభనానికి ముందు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో కరపత్రాలు ముద్రించి మా ఉపాధ్యాయుల విద్య ఇది.! ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రభుత్వ శిక్షణ పొంది వస్తామని. ఉన్నత విద్య అభ్యసించిన మా ఉపాధ్యాయులతో మీ పిల్లలను చదువుపించాలని వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని, గ్రామంలోని 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థుల ఇంటింటికి తిరగడం విద్యార్థుల తల్లిదండ్రులను ఒప్పించే ప్రచార కార్యక్రమాన్ని ఆనాడే మొదలుపెట్టాడు ప్రధానోపాధ్యాయులు చెన్నూరు నరసింగరావు,
- నాడు 6వ తరగతి నుంచి పదో తరగతి వరకు ఇంగ్లీష్ తరగతులు ప్రారంభం నూతన ఎస్ఎంసి కమిటీలను వేశారు ఎస్ఎంసి వైస్ చైర్మన్ గా ఒక సంవత్సరం చైర్మన్ గా నాలుగు సంవత్సరాలు గోల్లూరి గణేష్ సాగర్ ఎన్నికతో ఎస్ఎంసి కమిటీతో నిత్యం సమావేశాలు నిర్వహిస్తూ పాఠశాల సమస్యలను ఒక పేపర్ పై రాసి ఇవన్నీ మనం పాఠశాలకు సమకూర్చాలని, వారికి ఎన్నో సూచనలు, సలహాలు ఇస్తూ, పాఠశాల విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ చూపి ఉపాధ్యాయులచే చక్కని విద్యను అందించి, విద్యార్థుల ప్రగతికి బాటలు వేశారు.పాఠశాల మౌలిక వసతులకు కృషి చేశారు, 140 మంది విద్యార్థులు ఉన్న ఆ పాఠశాలలో 420 మంది విద్యార్థులు పాఠశాలలో పెరిగారు, నాడు రవీంద్ర భారతిలో రాష్ట్ర ఉత్తమ ప్రధానోపాధ్యాయులు అవార్డును అందుకున్నారు చెన్నూరు నరసింగరావు
- పాఠశాలలో సాయంత్రం వేళ చెడు తిరుగుళ్ళు తిరిగే వారి వల్ల పాఠశాల అశుభ్రంగా తయారవుతుందని, మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లగా ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తానని,ప్రభుత్వ పాఠశాల ఒక దేవాలయం గా మారాలని తన తల్లిదండ్రులు కర్నే జంగప్ప - శివలీల జ్ఞాపకార్థం పాఠశాల ఆవరణలో సరస్వతి ఆలయాన్ని నిర్మించారు, కర్నే జంగప్ప - శివలీల పేరు మీద ప్రతి సంవత్సరం పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను కూడా అందించారు
- పాఠశాలకు పెద్ద అలంకారంగా సభలు సమావేశాలు ఏర్పాటుకు వేదిక కావాలని మాజీ ఎంపీపీ, సీనియర్ జర్నలిస్ట్ సూరపల్లి రఘుపతి సహకారంతో శ్రీమతి లీల హరిహరన్ - పరమేశ్వరన్ హరిహరన్ గార్లతో పాఠశాల కళావేదిక సభా వేదికను ఏర్పాటు చేయించారు
- 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా సమయంలో ప్రతి సంవత్సరం దాతల సహకారంతో ఉచిత పరీక్ష ప్యాడ్లను, స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, రాపర్తి వెంకటేష్ గౌడ్ సహకారంతో ఆల్ ఇన్ వన్ పుస్తకాలను ప్రతి సంవత్సరం అందించడం
- అన్ని తరగతి గదుల్లో మినీ గ్రంథాలయాలను ఏర్పాటు చేయడం, విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందిస్తూ విద్యార్థులలో విద్య పట్ల ఆసక్తి పెంచటం, దాతల సహకారంతో ప్రతి పాఠశాలలో ఫ్యాన్ లు, విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందించడం
- పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాలను ఎస్ఎంసి కమిటీల ద్వారా ప్రోత్సహిస్తూ పూర్వ విద్యార్థులతో గోల్డెన్ జూబ్లీ వారితో ప్రధాన ద్వారం గేటు ఏర్పాటు చేయడం, మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ ఎస్ఎస్సి బ్యాచ్ వారిచే ముఖ ద్వారంలో అర్చి ఏర్పాటు చేయడం, ఇలా పూర్వ విద్యార్థుల సమ్మేళనం చేసుకున్న వారితో, పార్కు బెంచీలు, మైక్ సెట్ లు, గ్రామ వాసి రామ శంకర్ కుటుంబ సభ్యులతో డిజిటల్ స్క్రీన్ ఏర్పాటు, ఎల్ఐసి వారిచే డ్యూయల్ డెస్క్ బెంచీలు, అదనపు తరగతి గదులు నిర్మించి పాఠశాల మౌలిక వసతుల కల్పన కు కృషి చేశారు
- పాఠశాలలో జరిగే పైకా గేమ్స్ లో క్రీడల్లో జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి ఎంపికైన విద్యార్థులకు దాతల సహకారంతో స్పోర్ట్స్ డ్రెస్సులు, రవాణా ఖర్చులు, అందజేస్తూ క్రీడలను ప్రోత్సహించేవారు
- పాఠశాలలో అమ్మాయిలకు చదువుతోపాటు "సెల్ఫ్ డిఫెన్స్"ఆరోగ్యం, ఆత్మ రక్షణ ఉండాలని నేచర్ నివాస్ డెవలపర్స్ సి.ఎండి మాజీ సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి పాఠశాల అమ్మాయిలకు ఉచిత కరాటే శిక్షణ ఇప్పిస్తూ, కరాటే డ్రెస్ లను కూడా ఇప్పించడం జరిగింది
- ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ అండ్ ఫౌండేషన్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, గారిచే దాస్ సేవా సమితి చైర్ పర్సన్ గాయత్రి గుప్త, మరియు దివీస్ ల్యాబ్, శ్రీపతి ల్యాబ్, జిఎంఆర్ సంస్థల సహకారంతో పాఠశాల మౌలిక వస్తువుల కల్పనకు విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ ను అందించారు
- పాఠశాలలో పరీక్షా సమయంలో విద్యార్థినీ విద్యార్థులకు మోటివేషన్ అందించాలని ఇదే పాఠశాలలో చదివి డాక్టర్, ఇంజనీర్, గొప్ప ఉద్యోగాలు చేస్తున్న వారిని పాఠశాలకు రప్పించి విద్యార్థులకు మోటివేషన్ ప్రసంగాలను ఇప్పించేవారు
- మధ్యాహ్న భోజనం విద్యార్థులకు సరైన భోజనం అందించాలన్న లక్ష్యంతో ప్రతిరోజు మెనూతో వండిస్తూ రోజు ఒక ఉపాధ్యాయుడిని ఎస్ఎంసి సభ్యుడిని పర్యవేక్షకుడిగా నియమిస్తూ వంటలు చేసే వారికి తలకు చేతులకు గ్లౌజులు, నూతన డ్రెస్సులు వారికి ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం విద్యార్థినీ విద్యార్థులకు అందించడంలో కృషి చేశారు.
- ప్రకృతి, పర్యావరణంతో పాఠశాల పచ్చగా ఉండాలని ప్రతి సందర్భాన్ని మహనీయుల జయంతి, వర్ధంతి లలో చెట్లు నాటడానికి కేటాయిస్తూ, పాఠశాల ఆవరణ అంతా పచ్చ తోరణాలతో కళకళలాడించేలా చూసేవారు పాఠశాలకు నీటి ఇబ్బంది కాకుండా నిత్యం గ్రామ సర్పంచ్ లతో పాలకవర్గ సభ్యులతో పలు సమావేశాలు నిర్వహిస్తూ పాఠశాలకు ఎలాంటి నీటి ఇబ్బందులు లేకుండా చూసేవారు
- ఎస్ఎంసి కమిటీ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయుల తో ఈ సంవత్సరంలో చేసిన కార్యక్రమాలను ప్రతి సంవత్సరం చేసిన కార్యక్రమాల చిత్రమాలికలతో క్యాలెండర్ ఆవిష్కరిస్తూ ఇటు ఎస్ఎంసి సభ్యులకు, గ్రామ ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు పాఠశాలలో జరిగిన కార్యక్రమాలను క్యాలెండర్ ద్వారా చూపించేవారు.

నారాయణపూర్ నుండి జూలై 11 -6-2015 ట్రాన్స్ఫర్ పై చిట్యాల మండలం (జెడ్ పి హెచ్ ఎస్) గుండ్రంపల్లి లో ఆ పాఠశాలలో కూడా పాఠశాల మౌలిక వసతులు కల్పిస్తూ, 8 లక్షల రూపాయలతో పైకా స్కీం తో పెద్ద విశాలమైన గ్రౌండ్ ఏర్పాటు చేయడము జరిగింది. దాస్ సహకారం పాఠశాలకు ఫర్నిచర్, టేబుల్స్, కుర్చీలు, లైబ్రరీ టేబుల్స్, ప్రింటర్స్, మైకులు ఇతర వసతులు సమకూర్చి, నక్క శ్రీనివాసరావు యాదవ్ సహకారంతో వాలంటీర్లను ఏర్పాటు చేసి,కిచెన్ షెడ్డు కు అన్ని అంగులతో ఏర్పాట్లు చేయడం జరిగింది, విద్యార్థులు కావాల్సిన సైన్స్ మెటీరియల్ ,లైబ్రరీ పుస్తకాలు, ఆట వస్తువులు అందిస్తూ, ఆ గ్రామంలో 8 సంవత్సరాలు పనిచేసి విద్యార్థుల గ్రామ ప్రజల, ప్రజా ప్రతినిధుల అభిమానాన్ని చాటుకున్నారు. అదే సమయంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్ గానూ చిట్యాల లో మండల్ నోడల్ ఆఫీసర్ గాను టిఎల్ఎం టీచింగ్ మేళా నిర్వహించి జిల్లాలోని మేళ ఘనంగా నిర్వహించారు చివరిగా 18- 9 -2023 జెడ్ పి హెచ్ ఎస్ తూప్రాన్ పెట్ చౌటుప్పల్ మండలంలో చేరి పాఠశాలకు దా సేవా సమితి, నక్క శ్రీనివాస్ యాదవ్ సహకారంతో ఫర్నిచర్ టాయిలెట్స్ విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ఉపాధ్యాయుల చేత ప్రత్యేక క్లాసులు నిర్వహించడం కావలసిన అన్ని వసతులు అనతి కాలంలోని సమకూర్చి గ్రామ ప్రజల చేత విద్యార్థుల చేత మెప్పు పొందారు మాజీ ఎంపీపీ తాడూరు వెంకటరెడ్డి సహకారంతో వాలంటీర్లను ఏర్పాటు చేయడం వారానికి ఒక రోజు చికెన్ ఏర్పాటు చేయడం జరిగింది, సాయిబాబా దేవాలయం సహకారంతో మధ్యాహ్న భోజనంలో పులిహోర, దాతల సహకారంతో ఎనలేని సౌకర్యాలు విద్యార్థులకు అందించడం జరిగింది

**పదవీ విరమణ 30 - 04- 2025**
**నాడు రాష్ట్ర ఉత్తమ ప్రధానోపాధ్యాయ**
**అవార్డు గ్రహీత చెన్నూరు నరసింగరావుకు**
**ఉద్యోగ విరమణ పొందారు**

**ఉద్యోగ విరమణ అభినందన సన్మానోత్సవం**

**21- 04- 2025 సోమవారం వేదిక**
**( కె ఆర్ సి )ఫంక్షన్ హాల్ తూప్రాన్ పెట్,**
**ఆందోల్ మైసమ్మ గుడి దగ్గర విజయవాడ హైవే**



## పటేల్ కుంట చెరువులో గుర్రపు డెక్కను త్వరలో తొలగిస్తాం కార్పొరేటర్


నాచారం, ఏప్రిల్ 17 ( వార్త మిర్రర్ ) :

పటేల్ కుంట చెరువులో విపరీతంగా పెరిగిపోయిన గుర్రపు డెక్క తొలగించాలని జోనల్ కమిషనర్ కు ప్రత్యేకంగా విన్నవించడం జరిగింది అని కార్పొరేటర్ తెలిపారు. తొందరలోనే పటేల్ కుంట చెరువులో కూడా ఎఫ్ టి సి యంత్రం ద్వారా గుర్రపు డెక్క తొలగిస్తామని జోనల్ కమిషనర్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ రోజు ఎంటమాలజీ సిబ్బందితో గుర్రపు డెక్క పై కెమికల్ స్ప్రే చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాయిజెన్ శేఖర్, ముత్యం రెడ్డి, బాలరాజ్, రామచందర్, యూసుఫ్, మంగోల్ శివకుమార్, శ్రీనివాస్, నరసింహ మరియు ఎంటమాలజీ సూపర్వైజర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## రైతుల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

కల్వకుర్తి ఏప్రిల్ 17 వార్త మిర్రర్ ప్రతినిధి:-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెద్దపీట వెయ్యాలని సంకల్పంతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం కల్వకుర్తి మండలం జీడిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో జీడిపల్లి గ్రామానికి చెందిన 22 మంది రైతులు సైదులు, భాష మోని శ్రీను, శంకర్, వెంకటయ్య, నాగయ్య, కేంచ రాములు,కేంచ మల్లేష్, రజిత, బాల మైసయ్య, నారమ్మ, పర్వతాలు భాష మోని, రాఘవేందర్, నరేష్, భీమయ్య, కుమ్మరి శ్రీను, గొర్ల కృష్ణయ్య, మంగ వెంకటేష్, అర్జున్,ఆంజనేయులు, మంజూరైన డ్రిప్ పైపులను కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఆంజనేయులు ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన ఎల్లప్పుడూ ఉంటుందని రైతు లేనిదే రాజ్యం లేదని రైతుల సంక్షేమం కోసం సబ్సిడీల ద్వారా రైతులకు మేలు చేసే దిశగా ముందుకు వెళుతుందని అన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో రమేష్ గౌడ్, మాజీ వార్డు నెంబర్ రఘు, కిష్టారెడ్డి,కేంచ శ్రీశైలం, నిరంజన్ గౌడ్, ముత్తుమన్న వెంకటయ్య, భీమయ్య, పాల్గొన్నారు.



## తులం బంగారం ఎక్కడ ? ప్రభుత్వాన్ని నిలదీసిన కందుకూరు మహిళలు

### -కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో ఉద్రిక్తత

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత )..ఏప్రిల్ : 17 ...

మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ కార్యక్రమంలో మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొని 105 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు అనంతరం చెక్కులు అందుకున్న మహిళలు ఒక్క మాటతో అధికారులను ఆశ్చర్యపరిచారు %-% "తులం బంగారం హామీ ఏమైంది?" అని వేదికపైనే ప్రశ్నలు గుప్పించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తులం బంగారం అందిస్తామని చెప్పిందని గుర్తు చేస్తూ, ఆ హామీని నిలబెట్టుకోవాలని మహిళలు గట్టిగా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ "ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని. ఇప్పటికైనా ప్రభుత్వానికి బుద్ధి తెచ్చుకొని, హామీలను అమలు చేయాలి," అంటూ తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రభుత్వ అధికారులు, స్థానిక నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శివ సాయి ఫంక్షన్ హాల్ లో ఎస్ ఆర్ డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటింగ్ అధినేత పుప్పాల తేజ శ్రీకాంత్ ల కుమార్తెలు ద్వితా శ్రీ, నిషికా శ్రీ ల మొదటి జన్మదిన వేడుకల్లో భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మండలం అధ్యక్షులు జనగాం పాండు భువనగిరి పట్టణ కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, అబ్బ గాని వెంకటేష్,పెంట నితీష్, మెరుగు సురేష్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ గేమింగ్ ఉచ్చు మీ జీవితాన్ని ఏమార్చుతుంది

### - సీఐ విష్ణువర్ధన్ రెడ్డి

కల్వకుర్తి ఏప్రిల్ 17 వార్త మిర్రర్ ప్రతినిధి:- సెల్ ఫోన్ లో ఆన్ లైన్ గేమింగ్,బెట్టింగులు మీ జీవితాలను ఏ మార్చుతుందని నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండలం సీఐ విష్ణువర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో హెచ్చరించారు. తక్కువ సమయంలో పెద్ద మొత్తంలో సంపాదించాలనే ఆకాంక్షతో యువత అక్రమ గేమింగ్, బెట్టింగ్ యాప్స్ కు బానిసలుగా మారి,ఆర్థికంగా నష్ట పోవడంతో పాటు, చివరకు ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన విచారం వ్యక్తంచేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ప్రత్యేకంగా గమనిస్తూ,శ్రద్ధ వహించాలని,వారు సెల్ ఫోన్ లో చేసే కార్యకలాపాలను ఓ కంట కనిపెడుతుండాలని సూచించారు. నేటి యువత విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్,నిషేధిత గేమింగ్ ప్లాట్ ఫార్మ్స్,ఐపీఎల్ బెట్టింగ్ లకు పూర్తి దూరంగా ఉండాలని సీఐ సూచించారు. ఈ సందర్భంగా ఆయన బెట్టింగ్ నిర్వాహకులకు హెచ్చరికలు జారీ చేస్తూ,క్రికెట్ బెట్టింగ్,ప్లేయింగ్ కార్డ్స్,బెట్టింగ్ యాప్స్,ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ తీవ్రంగా హెచ్చరించారు. బెట్టింగ్ యాప్ లను ఉపయోగించడం ద్వారా వ్యక్తిగత సమాచారం,బ్యాంకు అకౌంట్ వివరాలు సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్లే ప్రమాదముంది కనుక,వారి ఉచ్చులో పడకండని ఆయన తీవ్రంగానే హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి,ఏమైనా బెట్టింగ్ కార్యకలాపాల గురించి తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని,అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సీఐ విష్ణువర్ధన్ రెడ్డి భరోసా ఇచ్చారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపకూడదు డంకన్ డ్రైవ్ లో పట్టుబడ్డ వారికి కేసు ఫైల్ చేసి




వారి బండి సీజ్ చేయబడుతుంది. ప్రతి ఒక్కరు కూడా ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ డ్రైవ్, డ్రంక్ అండ్ డ్రైవ్ కానీ ఎవరు కూడా చేయకూడదు అంటూ వెల్దండ సీఐ విష్ణువర్ధన్ రెడ్డి హెచ్చరించారు.

# సోషల్ మీడియా కన్వీనర్ గా ఏలె మహేష్ నేత

### పద్మశాలి సంఘం ఎల్బీనగర్ సర్కిల్ నూతన కమిటీ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి...నూతనంగా ఎన్నిక అయిన పద్మశాలి సంఘం ఎల్బీనగర్ సర్కిల్ వారి కమిటీలో సోషల్ మీడియా కన్వీనర్ గా ఏలె మహేష్ నేత ఎన్నికయ్యారు. ఎల్బీనగర్ మన్సురాబాద్ లోని స్పందన పాలాది పాపయ్య పరమేశ్వర్ వృద్ధాశ్రమంలో ఏర్పాటు చేసిన నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహొత్సవంలో ముఖ్య అతిధిగా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కమర్తపు మురళి సమక్షంలో అధ్యక్షుడు పున్న గణేష్ నేత ప్రమాణ స్వీకారం చేయించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్బంగా ఏలే మహేష్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి సోషల్ మీడియా కన్వీనర్ గా ఎంపిక చేసిన కమిటీకి మరియు నాకు ఎల్లవేళలా సహకారం అందిస్తున్న తెలంగాణ ప్రాంత, ఎల్బీనగర్ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు గుర్రం శ్రవణ్ కుమార్ నేత కు ధన్యవాదాలు తెలిపారు. పద్మశాలి సంఘ సంఘటితం కోసం , పద్మశాలి విద్యార్థి, యువజన సమస్యల పరిష్కార మార్గాల కోసం ప్రభుత్వానికి , సామాజిక వర్గానికి వారధిగా ఉండి తన వంతు కృషి చేస్తానని మహేష్ అన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధులుగా సంఘ మార్గ దర్శకులు సీత ఆంజనేయులు, గజం అంజయ్య, కర్నాటి ధనంజయ, బొమ్మ రఘు రామ్ నేత,



మనోహర్, కర్నాటి వెంకటేశం, పున్న శ్రీశైలం, రాపోలు సత్యనారాయణ, రామ్ చందర్, రవి, కమిటీ సభ్యులు , వివిధ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు హాజరయ్యారు.

# రాయికల్ లో సహకార అవగహన ర్యాలీ

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 17

అంతర్జాతీయ సహకార సంవత్సరాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా రాయికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అవగాహన ర్యాలీ ని గురువారం రోజున సంఘ నూతన కార్యాలయం నుండి బస్టాండ్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డి మాట్లాడుతూ రైతుల శ్రేయస్సుకు సహకార సంఘాలు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సహకార అధికారి సి. హెచ్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమలను వివరించారు. కార్యక్రమంలో సహకార అడిట్ అధికారి ఎం సత్యనారాయణ, సహకార శాఖ నోడల్ అధికారి సాయికుమార్ గౌడ్, మరియు జిల్లా సహకార శాఖ సిబ్బంది, సంఘ ఉపాధ్యక్షులు బేతి మోహన్ రెడ్డి, సంఘ డైరెక్టర్లు కుర్మ రాము, కైరం రమణ, కోల్ల నారాయణ, బోడ భూమరాజం, ఇంచార్జి సీఈఓ కటుకం జగదీశ్, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభంప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ రాయికల్ పరిధి లోని శివాజీ నగర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను జిల్లా



సహకార అధికారి సి. హెచ్ మనోజ్ కుమార్ ప్రారంభించారు.



## అల్మాస్‌గూడలో "జై బాపూ, జై భీమ్, జై సమవిధానం" ర్యాలీ పాల్గొన్న ఎల్మేటి అమరేందర్ రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత )..ఏప్రిల్ : 17 ...

బండగపేట్ పట్టణపాలక సంస్థ పరిధిలోని అల్మాస్‌గూడ బలహీన వర్గాల కాలనీలో గురువారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో "జై బాపూ, జై భీమ్, జై సమవిధానం" ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీ లొ టీపీసీసీ కార్యదర్శి ఎల్మేటి అమరేందర్ రెడ్డి పాల్గొని కాంగ్రెస్ పార్టీ నాయకులుతో కలసి ఇంటింటికి తిరుగుతూ ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు నిజంగా లబ్దిదారుల వరకూ చేరుతున్నాయా లేదా అనే అంశంపై అవగాహన కల్పించారు. ఆదర్శ సమానత అనే భావనతో ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని, పథకాల అమలులో ఉన్న లోపాలను గుర్తించి పరిష్కార మార్గాలను సూచించారు. కార్యక్రమానికి స్థానికుల నుండి విశేష స్పందన లభించింది ఈ కార్యక్రమంలో నాయకులు నవారు మల్లారెడ్డి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రవికాంత్ రెడ్డి, రామస్వామి అంజనేయులు, రాజేష్ ఠాకూర్, పెద్దబావి సుధర్శన్ రెడ్డి, శ్రీనివాస్, విజయ్, నాగేందర్ గౌడ్, అరుణజ్యోతి, సురేష్, తిరుమలేశ్ తదితరులు పాల్గొన్నారు.



## మొక్కజొన్న కంకి కుప్పకు నిప్పు పెట్టిన దుండగులు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 17 జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని వస్తాపూర్ గ్రామానికి చెందిన గడ్డం దీపక్ రెడ్డి రైతుకు సంబంధించిన మొక్కజొన్న కంకికి దుండగులు నిప్పంటించారని సుమారుగా రెండు లక్షల నష్టం వాటిల్లం దని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు



## దళారులను నమ్మి మోసపోవద్దు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 17రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని ఉప్పుమడుగు ఫ్యాక్స్ చైర్మన్ దీటి రాజరెడ్డి, వైస్ చైర్మన్ దుంపల స్వామి రెడ్డి లు పేర్కొన్నారు. గురువారం రాయికల్ మండలంలోని ఆలూరు గ్రామంలో ఉప్పుమడుగు సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే ధాన్యం తీసుకురావాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా గన్నీ బ్యాగుల కొరత లేకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార సంఘం అధికారి మనోజ్, కార్యనిర్వాహణాధికారి తిరుపతి, రైతులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, ఫ్యాక్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## న్యాయవాదిపై దాడికి నిరసనగా కోర్టు విధులు బహిష్కరిస్తూ రోడ్డుపై నిరసన

మిర్యాలగూడ ఏప్రిల్ 17:- (వార్త మిర్రర్) న్యాయవాది కిశోర్ పై జరిగిన దాడిని ఖండిస్తూ, నిరసిస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం మిర్యాలగూడలో కోర్టుల విధులను న్యాయవాదులు బహిష్కరించి కోర్టు ముందు మిర్యాలగూడ - కోదాడ రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేతి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇక నైనా కళ్లు తెరిచి రోజు రోజుకు లాయర్లపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. ఇటివల పెరిగిన దాడుల వలన న్యాయవాదులకు రక్షణ కరువైందనే విషయాన్ని గ్రహించి వెంటనే న్యాయ వాదుల పరిరక్షణ చట్టాన్ని తీసుకురావాలని కోరారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ వారు రాష్ట్ర ప్రభుత్వనికి మెమొరాండం ఇచ్చి నిరసన తెలియజేయాలని డిమాండ్ చేశారూ. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎ.భూపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కన్వీనర్ గా చిన్నలింబాద్రి గౌడ్

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 17

బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కన్వీనర్ గా రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన ఆధ్యాత్మిక, సామాజిక సేవకులు అనుపురం చిన్న లింబాద్రి గౌడ్ ను బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ బుధవారం నియమించి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిన్నలింబాద్రిగౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు జగిత్యాల జిల్లా కన్వీనర్ గా బాధ్యతలు అప్పగించిన బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ కు అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ సామాజిక విప్లవం మొదలైందని, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో పెద్ద ఎత్తున బీసీ నాయకుల గెలుపే దిశగా భవిష్యత్ కార్యాచరణను కొనసాగిస్తానని తెలిపారు. రాజ్యాధికార సాధననే బీసీలకు అంతిమ లక్ష్యం కావాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు పెండెం గంగాధర్, భోగ గంగాధర్, మైనం మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభాదేవి కి ఓయూ డాక్టరేట్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 17....నల్గొండ జిల్లా తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామానికి చెందిన చెరుకు ప్రభాదేవి ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ నుంచి ఐటి విభాగంలో డాక్టరేట్ పొందారు. ప్రొఫెసర్ వీబి. నరసింహ పర్యవేక్షణలో "ఐడెంటిటీ అండ్ యాక్సెస్ మేనేజ్మెంట్ ఇన్ పబ్లిక్ క్లౌడ్ ఫ్రేమ్ వర్క్" అనే అంశంపై పరిశోధన పూర్తి చేసినందుకు గాను డాక్టరేట్ పట్టా సాధించారు. వ్యవసాయ కుటుంబానికి చెందిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ డైరెక్టర్ చెరుకు సోమయ్య, కలమ్మ దంపతుల ప్రథమ కుమార్తె ప్రభాదేవి చిన్నప్పటి నుంచి చదువులో ప్రతిభ కనబరిచేది. డాక్టరేట్ సాధించాలని ఉన్నత ఆశయంతో పిహెచ్డిలో ప్రవేశం పొంది తన లక్ష్యాన్ని పూర్తి చేశారు. డాక్టరేట్ సాధించడం పట్ల ఆమె భర్త దాసరి నారాయణ (అధ్యాపకులు), తమ్ముడు చెరుకు యాకస్వామి, మిత్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభాదేవిని ఓయూ ప్రొఫెసర్లు, కోస్కాలర్స్ మిత్రులు ఘనంగా సన్మానించారు. తన విజయానికి సహకరించిన అందరికి ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



## వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఐకెపి మార్కెట్లను సందర్శించిన ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్

మిర్యాలగూడ ఏప్రిల్ 17:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం అవంతిపురం వ్యవసాయ మార్కెట్ యార్డును గురువారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ ఎం.నారాయన్ అమిత్ సందర్శించారు. మార్కెట్ యార్డు లోని ఐకెపి మార్కెట్ పరిసరాలు పరిశీలించి రైతులతో కలిసి మాట్లాడి ధాన్యం కొనుగోలును పరిశీలించారు, అనంతరం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ మార్కెట్ కి వచ్చిన రైతుల ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రతిఒక్కరికి సహకరించాలని సూచించారు. అలాగే మార్కెట్లో నూతన గోదామ్ లు ఏర్పాటు పై చర్చించారు. అలాగే శనివారం, మంగళవారం నిర్వహించే సంతకి వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు



## ధాన్యం కొనుగోలు కేంద్రంలో టి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు...

### చలివేంద్రాన్ని ప్రారంభించిన చండూర్ తహశీల్దార్ గుగ్లోతు దశరథ.

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి...శుక్రవారం చందూరు మండలంలోని పుల్లెంల గ్రామంలోని ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో టి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్ రామ్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని చండూర్ మండల తహశీల్దార్ గుగ్లోతు దశరథ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో టి ఆర్ ఫౌండేషన్ వారు చలివేంద్రాలు వేసవిలో ఎండలు మండుతున్న నేపథ్యంలో రైతుల దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసిన చలి వేంద్రాలు ఉపయోగపడతాయన్నారు.చలివేంద్రం అంటే రెండు మట్టి కుండలు వాటిపైన గ్లాసులు పెట్టి నిర్వహించేవారని తొలిసారిగా రైతుల కోసం ధాన్యం కొనుగోల్ల కేంద్రాల్లో టి ఆర్ ఫౌండేషన్ వారు వినూత్న పద్ధతిలో చలి వేంద్రాలను ఏర్పాటు చేశారు.మట్టి కుండల స్థానంలో చల్లని వాటర్ టిన్స్ ఏర్పాటు చేయడము అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులకు ధన్యవాదములు తెలియ జేసారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ మాజీ సర్పంచ్ శ్రీమతి బొబ్బల సంధ్యారాణి-మురళీ మనోహర్ రెడ్డి , ఏపిఎం పుల్లయ్య ,పంచాయతీ కార్యదర్శి నాతల ప్రభువర్ధన్ రెడ్డి , ఏ ఈ ఓ పవన్ ,ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి నరేందర్ రెడ్డి , ఇరిగి శివ ,గ్రామ రైతులు మందడి శంకర్ రెడ్డి , కందికట్టి అంతయ్య , శివర్ల యాదయ్య , జనార్దన్ రెడ్డి , సాగర్ల లచ్చయ్య మరియు కొనుగోలు కేంద్ర నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఇక మున్సిపల్ పనులపై డే బై డే రివ్యూ

### నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

### ఎమ్మెల్యే బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ అమిత్



మిర్యాలగూడ ఏప్రిల్ 17:-( వార్త మిర్రర్) ఇక మున్సిపల్ పనులపై డే బై డే సమీక్ష నిర్వహించి పని చేయని వారిపై చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ హెచ్చరించారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో ఎమ్మెల్యే బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ అమిత్ లు పనులపై సమీక్షించారు. మిర్యాలగూడ పట్టణంలోని పారిశుధ్యం, మురుగు కాలువలు, తాగు, విద్యుత్ సరఫరా, వీధి దీపాలు ఇతర కార్యక్రమాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలోని ప్రజలు రద్దీగా ఉండే ప్రధాన ప్రదేశాలైన డాక్టర్స్ కాలని, కూరగాయల మార్కెట్, బస్టాండ్, ఇతర ప్రదేశాలలో డ్రైనేజ్ గానీ, చెత్త గానీ లేకుండా శుభ్రంగా ఉంచాలని సూచించారు. పట్టణంలో వీధి దీపాలు లేని ప్రతీ వార్డులో వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పట్టణంలో దోమలు కూడా అధికంగా ఉన్నాయని ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారన్నారు. పట్టణంలోని ప్రధాన కాలువ నీ జెసిబిలు పెట్టి పూర్తిగా శుభ్రం చేయాలని సూచించారు. పట్టణంలో నీటి సమస్యలు ఎక్కడ ఉన్నా తక్షణమే పరిష్కరించాలని అన్నారు.ప్రతిసారి సమావేశంలో చెప్పడం పోవడం జరుగుతుంది గాని పట్టణంలో ఎలాంటి మార్పు కనిపించట్లేదన్నారు.అధికారులు, సిబ్బంది పనులలో నిర్లక్ష్యం చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే 48 గంటలకు ఒకసారి రోజు విడిచి మరో రోజు మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం పెడతామన్నారు. రోజు చేసిన పనుల అప్డేట్స్ మాకు తెలియజేయాలన్నారు. మూడు నెలల్లో పట్టణంలో మార్పు కనిపించాలి ప్రజల్లోని ఎలాంటి ఫిర్యాదులు లేకుండా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్.హరిబాబు, మున్సిపల్ కమిషనర్ ఎండి.యూసుఫ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, టీపిఓ సోమయ్య, టిపిఎస్ అంజయ్య, రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, ఎండి.జాఫర్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ ధనుంజయ పాల్గొన్నారు.

# జ్యోతి హాస్పటల్ లో కార్డియాలజీ, గ్యాస్ట్రో లివర్ మెరుగైన సేవలకు ఆరోగ్యశ్రీ

### డాక్టర్ మువ్వా రామారావు



మిర్యాలగూడ, ఏప్రిల్ 17:-( వార్త మిర్రర్)అన్ని రకాల వ్యాధులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ గత 1992 నుండి నల్గొండ జిల్లాలో ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించే జ్యోతి హాస్పటల్పేరొచ్చిందని, ప్రస్తుతం హృద్రోగానికి, గ్యాస్ట్రో ఎంట్రోలాజీ ఆరోగ్యశ్రీ వర్తించేలా చర్యలు తీసుకున్నామని హాస్పిటల్ అధినేత డాక్టర్ మువ్వా రామారావు తెలిపారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని జ్యోతి హాస్పిటల్లో జరిగిన విలేకరుల సమావేశంలో రామారావు మాట్లాడుతూ నిరంతరం మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా తమ హాస్పటల్లో వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా అవసరమైన పరీక్షలు, గుండెకు సంబంధించిన వైద్య సేవలు అందించబడుతున్నాయన్నరు 24 గంటలు కార్డియాలజీ డాక్టర్ జ్యోతి హాస్పిటల్ లో అందుబాటులో ఉన్నారని తెలిపారు. గుండెపోటు వచ్చిన ఉచితంగా యాంజియోగ్రామ్ యాంజియో ప్లాస్టి, స్టంట్ లు వేయడం జరుగుతుందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా గుండెకు సంబంధించిన అన్ని వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. డాక్టర్ మువ్వా శ్రీహర్ష, డాక్టర్ ఆదిల్ భాష మాట్లాడుతూ హాస్పిటల్లో గ్యాస్ట్రో లివర్ ఆరోగ్య సమస్యలకు అత్యాధునిక పరికరాలతో అధునాతన వసతులతో వైద్య సేవలను అందిస్తున్నామన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు అందిస్తున్నామని, ప్రతిరోజు వీడియో ఎండోస్కోపీ కొలను స్కోప్ పరీక్షల ద్వారా అన్ని రకాల గ్యాస్టిక్ జనరల్ సమస్యలకు, పొట్టలో పుండ్లు గ్యాస్ రిఫ్లెక్స్, పెద్ద పేగులో ఇన్ఫెక్షన్, మల విసర్జన పేగు క్యాన్సర్ నిర్ధారణ, క్రోన్స్, కొలైటిస్ ఇన్ఫ్లా మేటరీ పేగు వ్యాధులు, డైవర్టీకల్ మలబద్ధకం వ్యాధులకు అత్యుత్తమ వైద్య సేవలు జ్యోతి హాస్పిటల్ గ్యాస్ట్రో లివర్ ఎండోస్కోపీ సెంటర్లో అందించబడుతున్నాయని వారు తెలిపారు. గ్యాస్ట్రో ఐసీయూ వెంటిలేటర్ 24 గంటలు అందుబాటులో ఉన్నాయని వారు తెలిపారు. లివర్ సంబంధిత సిర్రోసిస్, లివర్ ఫెయిల్యూర్, ఫ్యాటీ లివర్, తదితర వ్యాధులకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. కార్డియాలజీ సేవలు 24 గంటలు అందుబాటులో ఉన్నాయని డాక్టర్ ఎం.వెంకటేష్ తెలిపారు. చాతి నొప్పి, శ్వాస ఆడక పోవడం అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు, గుండెలో మంటలు, గుండె సమస్యలతో బాధపడుతున్నవారు చింతించాల్సిన అవసరం లేదని జ్యోతి హాస్పిటల్ లో 24 గంటలు కార్డియాలజీ సేవలు అందుబాటులో ఉన్నాయని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డాక్టర్ జీవనజ్యోతి, డాక్టర్ అమూల్యలు మాట్లాడుతూ జ్యోతి హాస్పిటల్లో సూపర్ స్పెషాలిటీ సంతాన సాఫల్య కేంద్రం అన్ని వసతులతో కలిగి అత్యాధునిక యాంబ్రియాలజీ ల్యాబ్, యాంబ్రియా ట్రాన్స్ఫర్, 4 కె. హిస్టరోస్కోపీ, లాప్రోస్కోపీ సౌకర్యాలతో 28 ఏళ్ల అనుభవం కలిగిన డాక్టర్ల బృందంచే వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. జ్యోతి ఫర్టిలిటీ టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ లో ఆండ్రాలజీ స్పెషాలిటీ సర్వీస్ అడ్వాన్స్డ్ శిక్షణ క్షేత్రస్థాయి శిక్షణ కలిగిన నిపుణులు 24 గంటలు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని వారు వివరించారు. మిర్యాలగూడ పట్టణ పరిసరాల ప్రాంతాల ప్రజలు జ్యోతి హాస్పిటల్ లో 24 గంటలు అందుబాటులో ఉండే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కోరారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యం

### కష్టాల్లో ఉన్న ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు

### దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్




దేవరకొండ ఏప్రిల్ 17 వార్త మిర్రర్ దేవరకొండమండలంలోని కొండభీమనపల్లి రైతు వేదికలో రెవెన్యూ అధికారులు నిర్వహించిన భూ భారతి చట్టం పైన రైతు అవగాహన సదస్సు కార్యక్రమంలో నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూగత ప్రభుత్వ హయాంలో ధరణి వల్ల ఇబ్బందులు పడిన రాష్ట్ర రైతాంగానికి ఊరట కల్పించేలా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని తెచ్చిందన్నారు. ఈ నూతన చట్టం ద్వారా రైతుల భూ సమస్యలు పరిష్కరించేలా చొరవ చూపాలని అన్నారు.సన్న బువ్వతో పేదోడి కడుపు నింపాలనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణనే.అంతేకాకుండా సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇచ్చి రైతులకు ప్రోత్సాహం ఇవ్వడంలో ప్రభుత్వం ముందు వరుసలో నిలిచిందని తెలిపారు. వేల కోట్ల రూపాయల సబ్సిడీ భరిస్తూ ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా ఇప్పటి వరకు పంపిణీ చేస్తున్న బియ్యం దుర్వినియోగం అవుతున్నట్లు ప్రభుత్వం గుర్తించిందని చెప్పారు. దొడ్డు బియ్యాన్ని తినేందుకు ఇష్టపడని పేద, మధ్యతరగతి వర్గాలు పెద్ద సంఖ్యలో రేషన్ దుకాణాల నుంచి తీసుకున్న బియ్యాన్ని ఆ సమీపంలోనే దళారులకు విక్రయించడం, లేదంటే డీలర్ల నుంచి అసలు బియ్యం తీసుకోకుండా అతను ఇచ్చిన మొత్తం తీసుకుని వెళ్లడం జరిగేదని వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని,ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన ఏడాది కాలంలోనే ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుందని చెప్పారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ కింద పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే సిలిండర్, రెండు పంటలకు ఏడాదికి రూ. 12,000 రైతు భరోసా రూ. 2 లక్షల వరకు రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, తదితర ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఏ ఎస్పీ మౌనిక, రెవెన్యూ శాఖ జేసీ శ్రీనివాస్, ఆర్డీవో రమణా రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ శిరాజ్ ఖాన్, పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ వేణుదర్ రెడ్డి, అగ్రికల్చర్ ఏడీ శ్రీలక్ష్మి, అగ్రికల్చర్ ఏ ఓ, తహసీల్దార్ సంతోష్ కిరణ్, ఎంపిడిఓ డానియల్,మండల పార్టీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, మాజీ ఎంపీటీసీ నారాయణ, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, యువ నాయకులు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఎన్ ఎస్ యూ ఐటీనాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## మేడే ను జయప్రదం చేయాలి

### పల్లా దేవేందర్ రెడ్డి సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి

దేవరకొండ ఏప్రిల్ 17 వార్త మిర్రర్ :ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి పిలుపు ఇచ్చారు.గురువారం చందంపేట మండల సిపిఐ కౌన్సిల్ సమావేశం జూలూరి మహేష్ అధ్యక్షతన జరిగింది. దేవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నిత్యావసర సరుకుల ధరలు అదుపు చేయడం లో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని ఆరోపించారు.సిలిండర్ ధర 50 రూపాయలు పెంచి ప్రజల నడ్డి విరిచారని ఆవేదన వ్యక్తం చేశారు.రాజ్యాంగ ఫలాలు ప్రజలకు అందకుండా బీజేపీ అడ్డుకుంటుందని ఆరోపించారు.మతం పేరుతో రాజకీయాలు చేస్తూ ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలూ అమలు చేయాలని ఆయన కోరారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ నిరంతరం ప్రజలకు అండగా నిలిచి పోరాడుతుందని దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ నెలలో శాఖ మహాసభ లు పూర్తి చేసి మండల మహాసభ లు జరపాలని కోరారు. ఈ సమావేశం లో సీపీఐ మండల కార్యదర్శి ఉప్పునూతల వెంకటయ్య,సహాయ కార్యదర్శి మొగుళ్ళ వెంగలయ్య, మారెడ్డికృష్ణారెడ్డి,జూలూరిమహేష్ ,బడేటి కిష్టయ్య, లాలయ్య,హనుమంత్,శంకర్ పాల్గొన్నారు.




## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెంచీల ఏర్పాటు

దేవరకొండ ఏప్రిల్ 17 వార్త మిర్రర్ దేవరకొండ పట్టణంలోని ప్రయాణికులు ప్రజల సౌకర్యం బస్సు సెంటర్ ల వద్ద బెంచీలను ఏర్పాటు చేసినట్లు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ తెలిపారు. గురువారం పట్టణంలోని కొండలరావు బంగ్లా, ప్రభుత్వ ఆసుపత్రి, కోర్టు ,ప్రాంతాలలో బెంచీలను తన తండ్రి వస్కుల ముత్యాలు జ్ఞాపకార్థం కుమారుడు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ ఆయన సతీమణి శ్వేతల జన్మదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మదినాలు జనాల మధ్యన జరుపుకోవాలని ప్రతి జన్మదినానికి అర్థం పరమార్థం చేకూరే విధంగా సామాజిక సేవ దాన ధర్మాలతోపాటు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించి మానవ జీవితానికి సార్థకత చేకూరే విధంగా జరుపుకునే విధంగా ముందుకు రావాలని తెలిపారు. తన తండ్రి జ్ఞాపకార్థం తన సతీమణి పుట్టినరోజు సందర్భంగా బెంచిలను అందించాలని తెలిపారు. లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని సేవ ద్వారా స్ఫూర్తిని పొందే విధంగా మానవ మనుగడ కొనసాగాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ ,ఎం జె ఎఫ్ గాజుల రాజేష్ ,రాము చౌహన్ డాక్టర్ పిజే శ్యామ్ సన్, వనం శ్రీనివాసులు ,నీల బుచ్చయ్య , జగిని కృష్ణయ్య, నారాయణ సింగ్ , తిప్పర్తి రుక్మారెడ్డి, కర్నాటి గోవర్ధన్, రఘు , వేణుగోపాల చారి, పున్న వెంకటేష్,చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 20,21 భవనిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు




దేవరకొండ ఏప్రిల్ 17 వార్త మిర్రర్ :భవనిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు ఏప్రిల్ 21, 22 రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో జయప్రదం చేయాలని,భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని బుధవారం నాడు దేవరకొండ పల్లా పర్వత్ రెడ్డి భవన్ భవన్లో రాష్ట్ర మహాసభల పోస్టర్ విష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్ల దేవేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం చేయాలని భవనిర్మాణ కార్మికుల బోర్డులో దళారుల బెడదను అరికట్టాలని బోగస్ కార్డులు ఏరి వెయ్యాలని తంబు సిస్టం తీసేసి మాన్యువల్ విధానాన్ని అమలు చేయాలని భవనిర్మాణ సంక్షేమ బోర్డులో టెస్టుల పేరుతో వివిధ రకాల పేర్లతో ఉన్న డబ్బులను కాజేసి కార్మికులకు వచ్చే బెనిఫిట్స్ సకాలంలో అందడం లేదని వీటిపై సమగ్ర విచారణ జరపాలని బాదులైన అధికారులపై చర్యలు తీసుకొని సంక్షేమ బోర్డులు డబ్బులను కాపాడాలని అదేవిధంగా తంబు పడినటువంటి కార్మికులకు ఐరిష్ కంటి ద్వారా తీసుకురావాలని నిర్మాణంగా కార్మికులకు ఇచ్చే బెనిఫిట్స్ మరింత పెంచాలని మంజూరు చేయాలని శంషాబాద్ లో జరిగే రాష్ట్ర మహాసభలలో భవనిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు వారి యొక్క ఇబ్బందులు అన్నిటి పైన చర్చించి భవిష్యత్తు ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని మహాసభలను జయప్రదం చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు ఏఐటిసి డివిజన్ కోశాధికారి వెంకటరాములు భవన కార్మిక సంఘం మండల కార్యదర్శి అలముని మల్లయ్య అధ్యక్షులు సైదులు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర లక్ష్మీనారాయణ నల్ల హుస్సేన్ పాల్గొన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ సమతుల ఆహారాన్ని తీసుకోవాలి





మిర్యాలగూడ, ఏప్రిల్ 17:- చిరుధాన్యాలు వినియోగంతో మానవాళి ఆరోగ్యంగా ఉండగలుగుతారని ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత అన్నారు. ఐసీడీఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధి చిల్లాపురం సెక్టార్ పరిధిలోనీ తుంగపాడు అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని గురువారం షెడ్యూల్ ప్రకారం సీడీపీఓ మమత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలకు లబ్ధిదారులకు వివిధ రకాల పౌష్టికాహార ప్రాముఖ్యతను వివరించారు. అదేవిధంగా పరిసర ప్రాంతాలలో చౌకగా లభించే చిరుధాన్యాలను ఉపయోగించి ఆరోగ్యకర ఆహార పదార్థాలను తీసుకోవాలని, ఆహార భద్రత పాటించవలెనని చెప్పడం జరిగింది. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని,తల్లులకు అవగాహన కల్పించారు. పౌష్టికాహార ప్రాముఖ్యతను వివరిస్తూ గర్భిణీలు, బాలింతలు తగు ఆహార నియమాలు పాటిస్తూ, సమతుల ఆహారాన్ని తీసుకుంటూ రోజువారీ జీవితంలో చిరుధాన్యాలను ఒక భాగంగా చేసుకోవాలని వివరించారు. అదేవిధంగా గర్భిణీలు, బాలింతలు కూల్ డ్రింక్స్ లాంటివి తీసుకోకూడదని, పిల్లలకు జంక్ ఫుడ్స్ తినే అలవాటు మాన్పించాలని, వాటి వలన కలిగే నష్టాలను వివరించారు. అదేవిధంగా రోజువారీ నిత్య జీవితంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, అధిక ప్లాస్టిక్ వినియోగం వలన కాన్సర్ తదితర వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని తగు జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించారు.కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ ఆర్.వాణి,ఎంపిహెచ్చి రూపశ్రీ,ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ రాగ్యానాయక్,హెల్త్ సూపర్వైజర్ మంగమ్మ, బ్లాక్ కో ఆర్డినేటర్ కవిత,ఎంపిహెచ్ లు జయరాణి, ఎస్కే.రెహనాఆశా కార్యకర్తలు పేరమ్మ, జ్యోతి, పద్మ, అంగన్వాడీ టీచర్స్ ప్రమీల, నాగమ్మ, హెల్పర్స్,గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, లబ్ధిదారులు, మహిళలు పాల్గొన్నారు.

# ఎస్వీఆర్ స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్సీ లో గ్రాడ్యుయేషన్ సెర్మనీ సంబరాలు

**విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేత**

**విద్యార్థులను ప్రోత్సహించడంవారి విద్యా పనితీరును మెరుగుపరచడం ముఖ్య ఉద్దేశ్యం**

**ఎస్వీఆర్ స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్సీ ప్రిన్సిపాల్ శ్రావణ్ కుమార్**



దేవరకొండ ఏప్రిల్ 17 వార్త మిర్రర్ :విద్యార్థులను ప్రోత్సహించడంవారి విద్యా పనితీరును మెరుగుపరచడం గ్రాడ్యుయేషన్ సెర్మనీ ఉద్దేశం అని ఎస్విఆర్ స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్సీ ప్రిన్సిపాల్ శ్రావణ్ కుమార్ అన్నారు. దేవరకొండ పట్టణంలోని ఎస్వీఆర్ స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్సీ వారు బుధవారం నాడు గ్రాడ్యుయేషన్ సెర్మనీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను ప్రిన్సిపాల్ శ్రావణ్ కుమార్ విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి చిన్నారులకు అందజేశారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో అందరిని అలరించారు. ఈ సందర్భంగా ప్రీన్సిపల్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ సామాజిక నైతిక అభివృద్ధి యొక్క ప్రాముఖ్యతను, అలాగే పిల్లలు ఎదుర్కొంటున్న ప్రవర్తనా సవాళ్లను పరిష్కరించడం, తల్లిదండ్రులు తమ పిల్లలు డిజిటల్ పరికరాల వాడకాన్ని నియంత్రించాలని ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లను ఉపయోగిస్తున్నప్పుడు కూడా వారి పిల్లలతో బలమైన సంబంధాలను కొనసాగించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన తెలిపారు.పిల్లల ఆత్మగౌరవాన్ని పెంపొందించడం యొక్క ప్రాముఖ్యతను తల్లిదండ్రులు వారి అన్వేషణకు ఆటంకం కలిగించకుండా వారితో శ్రద్ధగా పాల్గొనాలని, వారి అవసరాలు ఆకాంక్షలను అర్థం చేసుకోవాలని కోరారు. ప్రతి విద్యార్థి యొక్క ప్రత్యేకమైన వ్యక్తిత్వాన్ని అర్థం చేసుకోవడం యొక్క ప్రాముఖ్యతను ఆయన తెలిపారు.ఇందులో అంతర్లీనంగా ఉన్న భయాలు, ఆందోళనలు లేదా అభద్రతాభావాలు ఉన్నాయి. పిల్లలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడాన్ని ప్రోత్సహిస్తూ, వారి స్వంత సామర్థ్యాలను విశ్వసించేలా వారిని శక్తివంతం చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన తల్లిదండ్రులకు సూచించారు.వారి శ్రద్ధ ప్రవర్తనపై హానికరమైన ప్రభావాలను చూపే వీడియోలను పిల్లలకు చూపించకుండా జాగ్రత్త వహించాలని ఆయన హెచ్చరించారు. పిల్లల సామాజిక ఆధ్యాత్మిక అభివృద్ధిలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది అని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం... సురేష్ నాయక్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 17 ...కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామీణ స్థాయిలోకి వెళ్లడం లేదని, సంక్షేమ పథకాలను గ్రామీణ స్థాయిలో తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆల్ ఇండియా ట్రైబల్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సురేష్ నాయక్ అన్నారు. గురువారం ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆల్ ఇండియా ట్రైబల్ జెఏసి ప్రోటోకాల్ చైర్మన్ గోపి నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్, గోపి నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సంవత్సర కాలంలో ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. సన్న బియ్యం, భూభారతి లాంటి పథకాలకు శ్రీకారం చుట్టిన కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. నిరుద్యోగుల కోసం 53 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. సంక్షేమ పథకాలు గ్రామీణ స్థాయిలోని ప్రజలకు చేరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. గ్రామ స్థాయిలో ఉండే నాయకులను పరుగులు పెట్టిస్తే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్తాయని అన్నారు. స్థానిక నాయకులు ప్రజల్లోకి పథకాలు వెళ్లే విధంగా కృషి చేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42శాతం రిజర్వేషన్‌ల అంశంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీకి ఆల్ ఇండియా ట్రైబల్ జేఏసీ తరపున తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో గణేష్ నాయక్, మహేందర్, వినోద్, భాస్కర్ నాయక్, నాగా నాయక్, శంకర్, నవీన్, దేవేందర్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు

# 55 శాతం తగ్గింపుతో రిమోట్‌తో నడిచే సీలింగ్ ఫ్యాన్.. ప్రయోజనాలు ఏంటో తెలుసా?





%=వఏశీవ ఖీఱఅ%: మీరు ఈ 28 వాట్ల ఫ్యాన్‌ను అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ ప్లాట్‌ఫామ్‌లలో సులభంగా పొందవచ్చు. డిస్కౌంట్ తో మీరు దీన్ని రూ. 2,399 కి పొందవచ్చు. మీరు ఎంపిక చేసిన బ్యాంక్ క్రెడిట్ కార్డుల ద్వారా చెల్లిస్తే క్యాష్‌బ్యాక్ ఆఫర్లు కూడా అందుబాటులో..ఇటీవలి కాలంలో టెక్నాలజీ మన జీవితాలను చాలా సులభతరం చేసింది. రిమోట్ కంట్రోల్ ఉన్న సీలింగ్ ఫ్యాన్ దీనికి ఒక ఉదాహరణ. ఈ ఫ్యాన్ చల్లదనాన్ని అందించడమే కాకుండా, అనేక స్మార్ట్ ఫీచర్లతో కూడా వస్తుంది. మీరు ఈ ఫ్యాన్‌ను రిమోట్‌గా నియంత్రించవచ్చు. ఫ్యాన్ ఆన్ లేదా ఆఫ్ చేయడానికి పదే పదే సీటు నుండి లేవడానికి చాలా సోమరితనం ఉన్నవారికి ఈ ఫ్యాన్ మంచిది. దీని ద్వారా ఫ్యాన్‌ను ఎక్కడి నుండైనా నియంత్రించవచ్చు. అత్యుత్తమమైన విషయం ఏమిటంటే మీరు ఈ ఫ్యాన్లను రూ.2,000కి పొందవచ్చు.రిమోట్ కంట్రోల్ సీలింగ్ ఫ్యాన్ ప్రయోజనాలు:రిమోట్ కంట్రోల్ ఫ్యాన్ కొనే ముందు, దాని ప్రయోజనాలను తెలుసుకోండి. రిమోట్ సహాయంతో ఇప్పుడు ఫ్యాన్ ఆన్ లేదా ఆఫ్ చేయడానికి లేవాల్సిన అవసరం లేదు. మీరు మంచం లేదా సోఫాపై కూర్చున్నప్పుడు ఫ్యాన్ వేగాన్ని పెంచవచ్చు లేదా తగ్గించవచ్చు.సాధారణంగా రిమోట్ ఫ్యాన్ 5 నుండి 6 స్పీడ్ లెవెల్స్ కలిగి ఉంటుంది. వాతావరణం, అవసరాన్ని బట్టి మీరు వేగాన్ని సులభంగా సర్దుబాటు చేసుకోవచ్చు.చాలా మంది రిమోట్ అభిమానులకు టైమర్ సెట్ చేసుకునే అవకాశం ఉంటుంది.

## భారతీయతే మన జాతీయత



వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 17

భారతదేశం నా మాతృభూమి అంటూ సాగే ప్రతిజ్ఞ మనందరికీ తెలిసిందే%ొ% మనం అమ్మను ఎలా చూసుకుంటాం? ఎలా చూసుకోవాలి? నవ మాసాలు మోసి ప్రాణాలకు తెగించి జన్మనిచ్చి, పాలిచ్చి అన్నం పెట్టి మనం పెద్దవాళ్లమై, ఎవరి కాళ్ల మీద వారు నిలబడే వరకు కంటి చూపుతోనే కాపాడే అమ్మ త్యాగాలను వర్ణించడం ఎవ్వరికీ సాద్యం కాదు.. ఎంత మంది వర్ణించినప్పటికీ ఆ త్యాగానికి అది తక్కువ. అమ్మ త్యాగాలను కొలిచే సాధనాలు ఈ భూమి మీద లేవు. ఇక ముందు కూడా రావు. అదే అమ్మ గొప్పతనం. అందుకే అమ్మను ఎలా చూసు కుంటామో ఆమె ఋణం ఎలా తీరుతుందో ఎవరికి వారే ఆలోచించుకొని అలా చూసుకున్నప్పుడు మనిషి జన్మకు సార్థకత కలుగుతుంది అమ్మ ప్రేమను వర్ణించడం ఎంత కష్టసాధ్యమో%ొ% అలాగే భారతమాత మహిమను వర్ణించటం కూడా ఎవరికీ సాధ్యం కాదు.. ఇక భూమి అనే శబ్దం ద్వారా ఏమి నేర్చుకోవచ్చో తెలుసు కుందాం. భూమి మనిషికి మొదటి గురువు అనే చెప్పవచ్చు, మనం కూడా అంటాంకదా.. భూమాతకు ఉన్నంతసహనం ఉండాలని, పంటలు పండిరచడానికి తనను త్రవ్వినా, గుచ్చినా, హింసించినా తనపై ఎంతో భారాలు, బరువులు పడవేసినా ఆ తల్లి కోపించదు. భూమిపై ఉన్న నదులు, పర్వతాలు కూడా మన మంచినే కోరుతాయి. అనేక రకాల్కెన ఖనిజ సంపద అందిస్తుంది. ఆ నేల తల్లి మనం పెట్టే ఇబ్బందులను భరించటమే కాకుండా పంటలు పండి%శీ%చి ఇచ్చి మనుషులు బ్రతకడానికి సహాయ పడుతుంది భూమి. ఆ విధంగా భూమి అనే శబ్దం పలికినపుడు, విన్నప్పుడు వెంటనే గుర్తుకు వచ్చేది ఆ తల్లి సహనం, క్షమాగుణం. అయితే 'భారతదేశం నా మాతృ భూమి' ఈ వాక్యంలో మనం తెలసుకోవలసిన ఇంకొక విశేషం వుంది. భారతదేశంలో 'భా' అనే అక్షరానికి అర్థం ప్రకాశము, ప్రకాశమంటే వెలుతురు. వెలుతురు జ్ఞానానికి సంకేతం. ఈ భావంతో భారతదేశాన్ని చూసినట్లయితే ఏ ప్రదేశమైతే నిరంతరం జ్ఞానంతో నిండి ఉంటుందో ఆ ప్రదేశమే భారతదేశం అణువణువునా జ్ఞాన తరంగాలు ప్రవహిస్తుండే పవిత్ర ప్రదేశం మన దేశం ఇంతకీ ఏంటా జ్ఞానం అనే సందేహం మనందరికీ కలుగుతుంది. జ్ఞానమంటే ప్రత్యక్షంగా తెలుసుకోదగినది. ఎక్కడ్కెతే మనిషి పరిపూర్ణమైన మానవుడిగా ఎదుగుతాడో ఆ జ్ఞానముతో నిండిన ప్రదేశం మన మాతృదేశం. అందుకే పుట్టుకతోనే వెలుగులో జీవించే అవకాశం, అదృష్టం మన భారతీయులకు దొరికింది. అది అంతా మన మట్టిమహిమే. అయితే భారతదేశంలో పుట్టడము కేవలం మన అదృష్టం అనుకోవచ్చు లేదా అదృష్టవంతులకు మాత్రమే ఇక్కడ పుట్టే అవకాశం దొరుకుతుందని అనుకోవచ్చు. అందుకే చూడటానికి చిన్నగా ఉన్నా ఎంతో లోతున్న 'భారతదేశం నా మాతృభూమి' అనే ప్రతిజ్ఞలోని మొదటి వాక్యంలో ఇంతలోత్కెన అర్థం దాగి ఉంది..తిరుమల శంకర్ రాయికల్ ప్రతినిధి



## చిన్నతనంలోనే సత్తా చాటుతున్న బాలుడు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 17

చిన్నతనంలోనే భారతదేశంలోని రాష్ట్రాలు వాటి రాజధానుల పేర్లు చెబుతూ ఓ బాలుడు సత్తా చాటుతున్నాడు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన ఆకుల రుచిత-మధుల పెద్ద కుమారుడు హర్షిత్ యూకేజీ చదువుతున్నాడు. భారతదేశంలోని రాష్ట్రాలు వాటి రాజధానులు పేర్లు చెప్పడంతో పలువురి ప్రశంసలు పొందుతున్నాడు.



## తగ్గేదేలే.. మళ్లీ పెరిగిన పసిడి ధరలు..

## హైదరాబాద్, విజయవాడలో తులం ఎంత ఉందంటే

పసిడి ధరలు పరుగులు పెడుతున్నాయి.. గతంలో ఎన్నడూ లేని విధంగా లక్ష మార్కుకు చేరువైంది.. అంతర్జాతీయంగా ఏర్పడిన ఆర్థిక ఉద్రిక్తతలతో బంగారం రేటు చుక్కలనంటుతోంది. అమెరికా, చైనాల మధ్య సుంకాల పోరు, ఇంకా అంతర్జాతీయంగా నెలకొన్న పలు పరిణామాల నేపథ్యంలో పసిడి ధర రికార్డు స్థాయికి చేరింది.పసిడి ధరలు పరుగులు పెడుతున్నాయి.. గతంలో ఎన్నడూ లేని విధంగా లక్ష మార్కుకు చేరువైంది.. అంతర్జాతీయంగా ఏర్పడిన ఆర్థిక ఉద్రిక్తతలతో బంగారం రేటు చుక్కలనంటుతోంది. అమెరికా, చైనాల మధ్య సుంకాల పోరు, ఇంకా అంతర్జాతీయంగా నెలకొన్న పలు పరిణామాల నేపథ్యంలో పసిడి ధర రికార్డు స్థాయికి చేరింది. ప్రస్తుతం బులియన్ మార్కెట్‌లో స్వచ్ఛమైన పసిడి ధర 98వేలకు చేరుకుంది. తాజాగా బంగారం ధర పెరగగా.. వెండి ధర స్వల్పంగా తగ్గింది. 18 ఏప్రిల్ 2025 శుక్రవారం ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.89,210, 24 క్యారెట్ల పది గ్రాముల గోల్డ్ ధర రూ.97,320 గా ఉంది. వెండి కిలో ధర రూ.99,900 లుగా ఉంది. కాగా.. బంగారం పది గ్రాములపై రూ.10 మేర ధర పెరగగా.. వెండి కిలోపై రూ.100 మేర ధర తగ్గింది. కాగా.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యత్యాసం ఉంటుంది. ఇంకా ప్రతిరోజూ ధరల్లో మార్పులు జరుగుతుంటాయి ..దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి. .బంగారం ధరలు..హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,210, 24 క్యారెట్ల ధర రూ.97,320 గా ఉంది.విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,210, 24 క్యారెట్ల ధర రూ.97,320గా ఉంది.ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.89,360, 24 క్యారెట్ల ధర రూ.97,470 గా ఉంది.ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.89,210, 24 క్యారెట్ల ధర రూ.97,320 గా ఉంది.చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.89,210, 24 క్యారెట్ల రేటు రూ.97,320 గా ఉంది.బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.89,210, 24 క్యారెట్ల ధర రూ.97,320 గా ఉంది.వెండి ధరలు..హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1,09,900విజయవాడ, విశాఖపట్నంలో రూ.1,09,900ఢిల్లీలో వెండి కిలో ధర రూ.99,900 లుగా ఉంది. ముంబైలో రూ.99,900గా ఉంది.బెంగళూరులో రూ. 99,900చెన్నైలో రూ.1,09,900 లుగా ఉంది.